

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## సిఎం చంద్రబాబుకి స్వాగతం పలికిన ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే భాగస్వామిగా కూటమి తరపున ప్రచారంలో పాల్గొనేందుకు ఢిల్లీకి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో సిఎం చంద్రబాబును కలిసి మాట్లాడారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తారు. ఇటీవల ఉండవల్లిలోని తన నివాసంలో జరిగిన టిడిపి ఎంపిల సమావేశంలో సిఎం తన ఢిల్లీ పర్యటనను ధ్రువీకరించగా, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి కూడా ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనన్నారు.

## యువత సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### కేంద్రపొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ

### పుచ్చలపల్లి సుందరయ్య స్వగ్రామం సందర్శించిన కేంద్ర సిపిఐ (ఎం) నాయకులు



**విడవలూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** దేశంలో పేరు పొందిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్వగ్రామంకు 27వ మహాసభలో భాగంగా కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ ఆదివారం విడవలూరు మండలం అలగానిపాడు పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయం, పార్టీ కార్యాలయం సందర్శించారు. ఆయనకు మండలంలోని సిపిఎం పార్టీ నాయకులు ఎర్రజెండాలతో ఘన స్వాగతం పలికి నినాదాలు చేస్తూ గ్రంథాలయం వరకు ర్యాలీగా వెళ్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంఎ బేబీ మాట్లాడుతూ అలగానిపాడు గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందంటూ సుందరయ్య ఒక భూస్వామి కుటుంబంలో పుట్టి పేదల కోసం ఆస్తులను సైతం పక్కన పెట్టి ప్రజల కోసం పని చేస్తున్న వ్యక్తి భూస్వామి కుటుంబంలో పుట్టిన ప్పటికీ వివాహ సమయంలో అన్ని కులాలు అన్ని మతాల వారిని ఆహ్వానించి మామేకంగా ఉండేవారు. అయితే వారి కుటుంబంలో అనేక విభేదాలు రావడం కూడా జరిగినవి ఏ పని చేసినా లాభాపేక్ష లేకుండా పనిచేసేవాడని కొనియాడారు. తెలంగాణలో అనేక సమస్యలపై పోరాడిన వ్యక్తులలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి సుందరయ్య యువత ఆయన మార్గంలో నడిచి ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజుల్లో సుందరయ్య స్వగ్రామం నుండి ఎక్కడికైనా సైకిల్ పై ప్రయాణం చేసేవాడిని ఉన్న ఆస్తులన్నీ పేద ప్రజలకు పంచి పెట్టినాడని తెలియజేశారు. సఉందరయ్య స్ఫూర్తితో కామ్రేడ్ నామ్ తిరుపయ్య ఆ రోజుల్లో తన 20 లక్షల ఆస్తిని పార్టీకి రాసి ఇవ్వడం భారతదేశంలోనే ఎంతోమందికి ఆదర్శకంగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేశాడని కామ్రేడ్స్‌కు తెలిపారు. నెల్లూరు నగర శాఖ సభ్యులు రామకృష్ణ, రూరల్ శాఖ సభ్యులు బలరాం, మండలశాఖ సభ్యులు పిచ్చయ్య, పాపయ్య, అమర్ శేఖర్, కామ్రేడ్స్ పాల్గొన్నారు.

## ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి




**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఇంటర్‌లో మంచి మార్కు లుతో ఉత్తీర్ణులు కావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె. మధుబాబు పిలుపునిచ్చారు. కో వూరు లోని టీఎన్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆది వారం 53వ వార్షికోత్స వ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా వ్యవస్థలో పరిశీలిస్తే బట్టీలు పట్టి దానిపైనే కార్పొరేట్ కళాశాలలు ముం దుకు సాగుతున్నాయన్నారు. కేవలం ర్యాంకులు సాధించడం కోసమే విద్యార్థుల్లో తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఇవి కొన్నిసార్లు విద్యార్థులను ప్రమాదస్థాయికి తీసుకువస్తుందన్నారు. ఆ పరిస్థితి ప్రభుత్వ కళాశాలలో చాలా తక్కువ స్థాయిలో ఉందన్నారు. ఈ కళాశాలలో చదివే విద్యార్థులు ఆల్ రౌండర్‌గా ఉన్నారని, అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్పొరేట్ కళాశాలల్లో ఎంత సేపటికీ నీట్, జేఈఈపై శిక్షణ ఇస్తున్నారే తప్ప ఇతర అంశాలపై ఆశించిన మేర దృష్టి సారించడం లేదన్నారు. అదే సమయంలో ప్రభుత్వ కళాశాలల్లో ఎటువంటి ఒత్తిడి లేకపోయినా మంచి మార్కులు సాధించి కళాశాలల పేరు నిలబెడుతున్నారన్నారు. జిల్లాలో 23 ప్రభుత్వ కళాశాలలు ఉండగా.. టీఎన్‌సీ కళాశాలలో విద్యార్థులు 98 శాతం మార్కులు సాధించి ముందుకు సాగుతున్నారని, ఇది ఒక శుభపరిణామం అన్నారు. ఎక్కువ శాతం ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని, అదే కార్పొరేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ గతంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి చదివి వచ్చిన వారే అన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదైనా సాధించాలి అనే పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం మొబైల్‌లో సైబర్ నేరాలు వస్తున్నాయని, ఇటువంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి, వెంకటేశ్వర్లు నాయుడు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్, కళాశాల చైర్మన్ షాలినిలు పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, తదితరులు ఉన్నారు. అంతకుముందు చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు.

## ధర్మానికి అధర్మానికి పోటీ




**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో భాగంగా నగర, రూరల్ నియోజకవర్గాల్లో రాజకీయం రసవతరంగా మారింది. ఈ నేపథ్యంలో ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో నూటికి నూ రు శాతం వైసిపి కార్పొరేటర్ లేనని ఒక కార్పొరేటర్‌ను కూడా గెలిపించుకోలేని టిడిపి ఇప్పుడు కార్పొరేటర్లు ఎలక్షన్‌లో డిప్యూటీ మేయర్‌గా పోటీ చేయిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజాక్షేత్రంలో గెలవని టిడిపి, వైసిపి కార్పొరేటర్లలో కొనుగోలు చేసిందని ఎద్దేవా చేశారు. నగర ఎమ్మెల్యే, మంత్రి పొంగూరు నారాయణతో ప్రజల్లో బలం లేదని అందుకే డబ్బుతో కార్పొరేట్స్‌ని కొంటున్నారని ఆరోపించారు. నెల్లూరు కార్పొరేషన్‌లో ఒక కార్పొరేటర్ లేకపోయినా? సుదీర్ఘంగా చర్చలు జరిపి టిడిపి కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు నిలబెడుతున్నామని మంత్రి నారాయణ చెప్పడం ఆశాశ్వతగా ఉందన్నారు. గతంలో కార్పొరేషన్‌లో మేయర్‌గా ఉన్న అబ్దుల్ అజీజ్ పార్టీ ఫిరాయించి అటు ప్రజల మద్దతు ఇటు రాజకీయంగా భవిష్యత్తు లేకుండా పోయిందని చెప్పారు. ఇప్పుడు పార్టీకి పిరాయించిన కార్పొరేటర్లు ముందుగా హెచ్చరిస్తున్నానని అన్నారు. పార్టీ విప్ ఊటుకూరు నాగార్జున డెకరేషన్ పంపుతారని, వైసిపి అభ్యంర్థి ఓటు వేయని వారిపై పార్టీ కార్యాలయంలో పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్టీకి ద్రోహం చేసి వారెవరు రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. ఈ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో టిడిపి మాకు పోటీయే కాదని వైసిపి కార్పొరేటర్స్ వైసిపి రెబల్ కార్పొరేటర్స్‌కి మద్య పోటీ అని ఈ పోటీలో గెలుపోటములు సహజమని వైసిపికి ద్రోహం చేస్తే ప్రజాక్షేత్రంలో వారికి సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

## ఇది ముళ్ల పొద కాదు.. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ హెల్త్ క్లినిక్



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** గత ప్రభుత్వం మండలంలోని 16 సచివాలయల పరిధిలో హెల్త్ క్లినిక్‌లు నిర్మించాలని చర్యలు చేపట్టి వీటికి శంకుస్థాపన కార్యక్రమం కూడా గతంలో చేపట్టడం జరిగింది. అయితే మండల పరిధిలోని మోడేగుంట, గుమ్మలదిబ్బ గ్రామాల్లో మాత్రం ఈ హెల్త్ క్లినిక్‌లు సిద్ధం కాగా.. మిగిలిన 14 సచివాలయాల్లో .. 6 సచివాయాల్లో అసలు పనులు ప్రారంభం కాకపోగా మిగిలిన 8 ప్రాంతాల్లో అసంపూర్తి దశలో దర్శనమిస్తున్నాయి. అసలు ఈ ప్రాంతంలో భవనం ఉందనే పరిస్థితి కానరాక మొత్తం ఈ ప్రాంతం అంతా ముళ్ల పొదలుగ దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం ఈ ఏర్పాటు ఉద్దేశం మంచిదైనా ఆశించిన మేర నిధులు విడుదల చేయకపోవడంతో అసంపూర్తి దశలోనే ఈ భవనాలు పునరిల్లుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి వాటిని గుర్తించి అసలు అవి నిర్మాణానికి ఆమోదకరంగా ఉన్నాయా లేదా పరిశీలించి వాడుకలోకి తేవాలని ఆయా గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 1833 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 66.870 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2750, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.059మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

### అబ్దుల్ అజీజ్. జిల్లా పార్టీ అధ్యక్షులు



**కోవూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఈ ఏడు నెలల కాలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై ప్రతి పక్ష పార్టీ నుంచి అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తెలిపారు కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని వీ పి ఆర్ అతిథి గృహంలో ఆదివారం రాత్రి బుచ్చి మున్సిపాలిటీకి సంబంధించిన ప్రతి పక్ష పార్టీకి చెందిన కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు రావడంతో. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి మరల అధికారంలోకి తెచ్చేందుకు ఐదేళ్లపాటు కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు మొండి చేయి ఇచ్చే పరిస్థితి ప్రతిపక్షపార్టీలో నెలకొంది అన్నారు. సాక్షాత్తు జగన్మోహన్‌రెడ్డి ఆత్మ పార్టీలోంచి బయటికి రావడం ఇందుకు నిదర్శనం అన్నారు. పెద్దలు చేసిన పాపాలకు చిన్నవాళ్లు బలి అవుతారనే సామెతగా. గత ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాపాలు ప్రస్తుతం శాపాలుగా మారాయి అన్నారు 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గారావడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కేంద్రం రాష్ట్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు కాబట్టి మరలా రాష్ట్రం చిగురిస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ఎన్నికైన కార్పొరేటర్లు మున్సిపల్ కౌన్సిలర్లు అధికార పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు బుచ్చి మున్సిపాలిటీకి సంబంధించి వైస్ చైర్మన్ లను ఎంపిక చేసే బాధ్యతను పార్టీకి అప్పగించడం జరిగిందని పార్టీ ఆదేశాల ప్రకారం కౌన్సిలర్లు వైస్ చైర్మన్ లను ఎన్నుకుంటారన్నారు. గతంలో తో ప్రభుత్వం అధికారులు ఉన్న సమయంలో 4700 ఇల్లు గృహాలకు ఉపయోగపడే మాదిరిగా తయారు చేసి ఇస్తే గత ప్రభుత్వం వాటిని బూత్ బంగ్లాలుగా మార్చివేసింది అన్నారు. మరల వాటిని తిరిగి ఆధునికరించేందుకు కొట్లాది రూపాయలు నిధులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ఈ వయసులో కూడా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతామని ఈ విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సీనియర్ పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి బెజవాడ వంశీకృష్ణారెడ్డి దువ్వూరు కళ్యాణ్ రెడ్డి. తదితరులు ఉన్నారు

### పార్టీలో చేరేందుకు సిద్ధపడిన ప్రతిపక్ష కౌన్సిలరు

బుచ్చి మున్సిపాలిటీకి సంబంధించి మొత్తం 12 మంది ప్రతిపక్ష పార్టీకి చెందిన కౌన్సిల్లో పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. వీరందరితో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ సీనియర్ పార్టీ నాయకులు కోదూరు కమలాకర్ రెడ్డి బెజవాడ వంశీకృష్ణారెడ్డి దువ్వూరుకళ్యాణ్ రెడ్డి తదితరులు అతిథి గృహంలో ప్రత్యేక సమావేశమై సోమవారం జరగనున్న సంబంధించి ప్రత్యేక చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్షకు పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు కె నాగరాజు. ప్రత్యూష సుప్రజ రహమత్ నస్రీన్ శివకుమార్ రెడ్డి మల్లారెడ్డి సత్యనారాయణ లక్ష్మీకాంతమ్మ ప్రసాద్ లలితమ్మ శ్రీదేవి తదితరులు ఉన్నారు



## గంగపట్టణాన్ని ధార్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

### భక్తులకు సౌకర్యాలు కల్పించండి

### అమ్మవారి ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం సుభిక్షంగా వర్ధిల్లాలి

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** శ్రీచాముండేశ్వరి అమ్మవారి మహాకుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గంట ప్వం విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిమాట్లాడుతూ చాముండేశ్వరి అమ్మవారి మహాకుంభాబి .షేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తు న్నానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలంద ́రూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని సేవించడం వల్ల మానసిక వ్యాధులు, గ్రహ దోషాలు, రోగాలు తొలగిపోతాయన్నారు. గంగపట్నాన్ని ప్రముఖ పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. శక్తిస్వరూపిణిగా ప్రసిద్ధి చెందిన చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో వమాకుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలనికోరారు. అమ్మవారి మహా కుంభాభిషేకం సందర్భంగా వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టీడీపీ అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు కొండూరు సుధాకర్‌రెడ్డి, బొద్దుకూరు సుధీర్, కృష్ణారెడ్డి, దొడ్ల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో ఎవరు చేయిని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలతో పరుగులు పెట్టిస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఓవి రోడ్డు మాల్యాద్రి కాలనీ వద్ద నుండి మహాదేవపురం గ్రామం వరకు రూ.120లక్షల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్డుకు పలుకూరు అడ్డ రోడ్డు వద్ద నుండి పలుకూరు గ్రామం వరకు రూ.200 లక్షల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎవరు చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి లైట్లు తదితర మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలకే ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో కందుకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కనెక్టివిటి రోడ్లు నిర్మాణానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఇలాంటి మంచి ప్రభుత్వం పది కాలాల పాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులుదామామల్లేశ్వరరావు, పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, బొద్దులూరి కొండలరావు, చిట్టా హరికృష్ణ, అల్లం వెంకటేశ్వర్లు, రాయపాటి శ్రీనివాసరావు, చెంబేటి వీరాంజనేయు లు, చెంబేటిహరిబాబు, ఇతరనాయకులు పాల్గొన్నారు.



## ధర్మాన్ని, దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది

### దేవాలయాల అభివృద్ధికి దాదల తోడ్పాటు అభినందనీయం

### దత్తపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

**నెల్లూరు, ఫిబ్రవరి2 ప్రభాతవార్త-విద్య** దర్మాన్ని, దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అవధూత దత్తపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపునిచ్చారు. ధత్తపీఠం ఆద ్వర్యంలో నిర్వహిస్తున్న దత్త క్షేత్రయాత్ర-2025లో భాగంగా నెల్లూరుకు విచ్చేసిన ఆయన నగరంలోని స్థానిక సుజాతమ్మకాలనీలోని సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో స్వామీజి మాట్లాడారు. ధత్తపీఠం ఆధ ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆలయంలో ధూపదీప నైవేద్యాలకు కోటి రూపాయల కార్పస్ ఫండ్ ఉండే విధంగా మేనేజ్‌మెంట్ కమిటీలు చూసుకోవాలన్నారు. కోటి రూపాయలు ఫండ్ లేని ఆలయాలకు ఫీఠం ట్రస్టు నుండి నిధులను ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 11 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. నెల్లూరు క్షేత్రానికి ఉన్న 63లక్షల ఫండ్‌కు ఫీఠం నుండి 37 లక్షలను కలిపి అందించటం జరిగిందన్నారు. ఈ మెత్తాన్ని నగరంలోని భక్తులు సమకూర్చి ఉంటే ఫీఠం నిధులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉండేదని కాదన్నారు. దేవాలయాలే దర్మ మార్గాలని వాటిని సమాజంలో అందరూ పరిరక్షించుకోవాల్సి ఉటుందన్నారు.

నగరంలోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో ఆలయాల అభివృ ద్ధికి దాతలు అందించి సహకారం అభినందీయమని కొనియాడారు. వారి సేవలను భవిష్యత్‌లో కూడా వినియోగించుకోవాన్నారు. అనంతరం బగవదీ ్గత నేర్చుకుని పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాదించిన విద్యార్ధులను అభినందించారు. తోలుత ఆదివారం ఉదయం లయంలోజరిగిన పూజా కార్యక్రమాల్లో దత్తఫీఠం అధిపతి సచ్చిదానంద స్వీమీజీతోపాటూ ఉత్తరాధిపతి విజానంద తీర్ధస్వామి వార్లు పాల్గొని దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణజ్ఞానబోధ సభా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్, ట్రస్టీలు పచ్చిపాల ప్రమీల, అనపల్లి మస్తాన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఫణిర్నతం, డాక్టర్ వెంకటేశ్వర ప్రసన్న, పట్టాబిరామిరెడ్డి, సీసీ రత్నం తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రప్రభుత్వ బడ్జెట్ వేతనజీవులకు, మధ్యతరగతివారికి ఊరట



**కావలిరూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** 2025-26 కేంద్రప్రభుత్వ బడ్జెట్‌లో వేతనజీవులకు, మధ్యతరగతివారికి ఊరటకల్పించిందని కావలి విక్రమ సింహపురి యూనివర్సిటి కళాశాల ఎకనామిక్స్ విభాగాధిపతి డాక్టర్ శ్రీని వాస్ ఆదివారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదాయపుపన్ను కొత్తఫార్మెట్ ప్రకారం నాలుగు లక్షల ఆదాయం వరకు ఆదాయపు పరిధిలోకిరాదని తెలియచేశారు. నాలుగు లక్షల నుండి ఎనిమిది లక్షలవరకు 5 శాతం ఆదాయపుపన్ను, ఎనిమిది లక్షల నుండి పన్నెండు లక్షల వరకు 10 శాతం ఆదాయపుపన్ను, పన్నెండు లక్షలనుండి పదహారు లక్షలవరకు 15 శాతం ఆదాయపుపన్ను చెల్లించాలని తెలియచేశారు. పదహారు లక్షలనుండి ఇరవై లక్షలవరకు 20 శాతం, ఇరవై లక్షల నుండి ఇరవైనాలుగు లక్షలవరకు 25 శాతం ఆదాయపుపన్ను చెల్లించాలన్నారు. ఇరవైనాలుగు లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు 30 శాతం పన్ను చెల్లించాలని తెలియచేశారు. పన్నెండు లక్షల డైబ్భైఅయిదు వేల రూపాయల ఆదాయంవరకు స్టాండర్డ్ డిడక్షన్తోతో కలిపి ఆదాయపుపన్ను లేకుండా ప్రభుత్వం రిబెట్ ఇస్తుందని తెలియచేశారు. దీనివల్ల కేంద్రప్రభుత్వం లక్షకోట్ల ఆదాయం కోల్పోతుందని ఆయన తెలియచేశారు. దీనివల్ల ప్రజల వినియోగం, పొదుపు, పెట్టుబడిపెరిగి దేశ ఆర్థికవ్యవస్థ మరింత ముందుకు సాగే అవకాశం ఉంటుందని తెలియచేశారు.

## పోట్లూరు కుమార్తె లక్ష్మిసౌమ్య వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలిపట్టణానికి చెందిన టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు సోదరుని కుమార్తె లక్ష్మిసౌమ్య వివాహ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించారు. కావలి సమీపంలోని కెవిఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఈ వివాహం ఎంతో వైభవంగా జరిగింది. ఎమ్మెల్యేతోపాటు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్య కర్తలు, పట్టణ ప్రముఖులు, వివిధరంగాల్లోని ముఖ్యులు ఈ వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## టిడిపినేత అనుమాలశెట్టి శివను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలి పట్టణం వాయునందన ప్రెస్‌వీధిలో అపార్టుమెంట్‌లో నివసిస్తున్న టిడిపినేత అనుమాలశెట్టి శివకుమార్ అనారోగ్యంబారినపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్ సలహాలు పాటించి త్వరగా కోలుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, అనుమాలశెట్టి రామకృష్ణ, అనుమాలశెట్టి బద్రి, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, మాజీ ఏఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, అల్వార్, తదితరనేతలు పాల్గొన్నారు.

## తటవర్తి మల్లికార్జునను పరామర్శించిన ఎమ్మెల్యే



కావలి, ఫిబ్రవరి02 ప్రభాతవార్త కావలి పట్టణ భుజంగరాయశర్మ వీధిలో నివసిస్తున్న తటవర్తి మల్లికార్జున అనారోగ్యంబారినపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని కోరారు. ఆయన వెంట ఆర్యవైశ్యసంఘం మండలఅధ్యక్షుడు తటవర్తి రమేష్, ఏఎంసి మాజీ డైరక్టర్ తిరివీధి ప్రసాద్, తదితర నేతలు పాల్గొన్నారు.

## బడ్జెట్లో అంకెలగారడీ తప్ప మరేమిలేదు

**బిట్రగుంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఎన్డిఏ కూటమి కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంకెల గారడీ తప్ప మరి ఏమి లేదని పిసిసి అధికార ప్రతినిధి ఎల్ సురేష్ బాబు ఆరోపించారు.ఆయన ఆదివారం బిట్రగుంట లో విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్లో సామాన్య ప్రజలకు అవసరమాయ్యే అంశాలు ఏమీ లేవని పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులు వంటి ధంలు తగ్గించలేదని విమర్శించారు. విద్య,వైద్య ,రంగాల సేవలు సామాన్యునికి ఉచితంగా అందించాలని,బడ్జెట్ ప్రతిపాదనలన్నీ కార్పొరేటర్ రంగాలకు దోచి పెట్టేవిదంగా ఉందన్నారు.

## అబాకస్ పోటీల్లో సత్తా చాటిన ప్రగతి స్కూల్ : ప్రిన్సిపాల్ రాము



**విడవలూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో ఉన్న నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన అబాకాస్ జోనల్ లెవల్ పోటీల్లో వావిళ్ళ గ్రామంలో ఉన్న ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ 23 స్కూళ్ల విద్యార్థులకు పోటీలు జరగడంతో తమ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఏడవ బహుమతి సాధించారని తమ స్కూలు విద్యార్థులకు ఎవరు సాటిరారని తెలియజేశారు. విద్యా బోధన కాకుండా అబాకస్ స్పీడ్‌లో కూడా మాకు మేమే సాటి అన్నారు. గెలుపొందిన ఎం. జస్వంత్ కేశవ, ఎం. దినేష్ కుమార్, ఎన్. మహేష్, ఏ. శరణ్యశ్రీ, ఆర్ మోహన్ కృష్ణ, పి. లీల కళ్యాణి, ఏ. మనిష్వనిలు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు అవార్డులతో పాటు ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశ్విని, కరిమునిషా, పరకునేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం.. మనం అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు




**ఉదయగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** విశ్వం మనం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయగిరిలో గల షాదీ మంజల్ ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులకు మీడియా ఫ్రోగ్రాం నిర్వహించి తరగతి గదులను ఆకర్షణీయంగా నిర్వహించడం ఎలా అనే అంశంపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా తరగతులకు నాలుగు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకులు వి.బ్రహ్మారెడ్డి, జాతీయ నాయకులు జి.సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి.బాలకోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కేవీ శేషారెడ్డి, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఎస్‌కే గౌస్ భాష, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కే మంజురు భాష, రాష్ట్ర నాయకులు దస్తగిరి అహ్మద్, జిల్లా గౌరవ అధ్యక్షులు లాయర్ శేషారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులుగోపాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ భాషా, ఎల్.కృష్ణ ప్రసాద్, చెన్నకేశవులు, నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో ఆరోగ్యశాఖ నిధులు కేటాయింపు పెంచాలి

**బిట్రగుంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఈనెల ఒకటో తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆరోగ్య శాఖకు నిధులు కేటాయింపు పెంచాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేకల వెంకటరమణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామాన్ కు విజ్ఞాపత్రాన్ని పంపారు. బడ్జెట్లో వైద్య రంగానికి అరకొర నిధులు కేటాయింపులు సరిపోవని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులు ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సిఫార్సుల కంటే ఆరు శాతం తక్కువగా ఉన్నాయని, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సులు ఆరు శాతం కేటాయింపులు ఆర్థిక పెట్టుబడి మాత్రమే కాదని, కావున ప్రజా ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా కేటాయింపులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై పార్టీలకతీతంగా ఎంపీలు స్పందించాలని కోరారు

## నాగసూరి చంద్ర కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



కావలి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త కావలిరూరల్ మండలం చెన్నాయపాళెంకు చెందిన నాగసూరి చంద్ర (కావలి దోశల చంద్ర) తల్లి సీతమ్మ మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే ఆదివారం చెన్నాయపాళెం గ్రామాని కివెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేవెంట టిడిపి రాష్ట్రకార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నృత్య రూపకాలు






**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరులోని టీఎన్‌సీ ప్రభుత్వ కళాశాలలో ఆదివారం నిర్వహించిన 53వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను ఎంతగానో అలరింపజేశాయి. ఇటువంటి వేడుకల సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలియజేశారు. అనంతరం ఇటీవల ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె. మధుబాబు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు.

## 6 లోగా కాపు కార్పొరేషన్ రుణాలు దరఖాస్తు చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కాపు కార్పొరేషన్‌కు సంబంధించి అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 6వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ కాపు కార్పొరేషన్‌కు సంబంధించి రుణాలకు అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తులతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కాపు కార్పొరేషన్ కింద సెంట్రింగ్, ఫొటో స్టూడియో, కిరాణా మర్చంట్, చీరల వ్యాపారం, బర్రెలు, గొర్రెలు, ఇతరత్రా ఉన్నాయని, వాటిని పరిశీలించి సకాలంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మారితేనే మీ బతుకులు బాగుపడతాయి



కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కోవూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగకపోతే అటువంటి వారిపై చర్యలు తప్పవని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ హెచ్చరించారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాల మూలంగా ఈ విధంగా ముద్ర పడిన వారు తమ తీరు మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు.లేనిపక్షంలో అటువంటివారిపై శాఖాపరమైనచర్యలు తప్పవనిఈ సందర్భంగా హెచ్చరించారు.

## పేదపిల్లలకు అన్నదానం చేయడం అభినందనీయం



కావలిరూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త పేదపిల్లలకు అన్నదానం చేయడం అభినందనీయమని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యులు పి.ఐ.జాఫర్‌ఖాన్ ఆదివారం తెలియచేశారు. కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కావలి ఇందిరనగర్‌కు చెందిన వడ్డి వెంకటేష్, సంతోషం దంపతులు వృత్తిరీత్యా హైదరాబాద్‌లో నివసిస్తున్నందున వారి కుమారుడు వడ్డి చైతన్య పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్‌చేసి అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.ఐ.జాఫర్‌ఖాన్ మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేదవిద్యార్థుల మధ్య చైతన్య పుట్టినరోజు నిర్వహించిన దాత వడ్డి వంకటేష్‌కు అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సర్వేపల్లి ఎమ్మెల్యే పర్యటన

**పొదలకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం పొదలకూరులో పర్యటించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు తెలిపారు. ఉదయం 10 గంటలకు పొదలకూరు టౌన్‌లో సిసి రోడ్ల ప్రారంభిస్తారని, ఉదయం 11 గంటలకు పొదలకూరు టౌన్‌లోని బాలికల బీసీ హాస్టల్ నందు డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభిస్తారన్నారు. అందువల్ల తెలుగుదేశం, జనసేన, బిజేపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## పికెపాడులో ఉచిత వైద్య శిబిరం



**అనంతసాగరం, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** మండలంలోని పడమటికంభంపాడులో ఆదివారం హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా నెల్లూరు డిఎస్ఆర్ న్యూరోక్యూర్ హాస్పెటల్ డాక్టర్ దువ్వూరు దయాకర్ రోగులను పరిక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు రొండ్ల వెంకటరమణారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్తులు హెల్పింగ్ హార్ట్స్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో చింతగుంట నర్శింహారెడ్డి, మురళి, మస్తాన్‌వలి, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## రహదారి భద్రతాప్రమాణాలను ప్రతి ఒక్కరూ పాటించాలి



**కావలిరూరల్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త** రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతిఒక్కరూ పాటించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవాలని కావలి మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందరరావు తెలియ చేశారు. జాతీయభద్రతా మాసో త్సవాల సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలోని ప్రభుత్వ ఏరియావైద్యశాల, ఆనంద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, ప్రవీణ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్‌లోని డాక్టర్లకు, నర్స్‌లకు, సిబ్బందికి సుందరరావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పలు సూచనలు, సలహాలు తెలియచేసి అవగాహన కల్పించడం జరిగింది. మాట్లాడారు. వాహనాలు నడిపేటపుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని తెలియచేశారు. మద్యంసేవించి కాని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూకాని వాహనాలు నడపరాదని తెలియచేశారు. వాహనాలను అతివేగంగా నడిపినట్లయితే జరిమానా విధించడంతోపాటు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేశారు. అసిస్టెంట్ మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, ఏరియావైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ ఆనంద్‌కుమార్, డాక్టర్ ప్రవీణ్, వైద్యశాలల సిబ్బంది, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శత వసంతాల సంబరాలకు ముస్తాబవుతున్న సుబ్బయ్య బడి



**అల్లూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** అల్లూరులోని సుబ్బయ్య బడి శత వసంతాల సంబరాలకు ముస్తాబవుతున్న సందర్భంగా సుబ్బయ్య బడిలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 19 అందరూ ఒకే చోట చేరి సంబరాలు చేసుకునే రోజు ముందుకు వస్తుండడంతో సుబ్బయ్య బడి లో వేగంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్న సొంత ఊరును చదివిన బడిని మర్చిపోకుండా కనులారా చూసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి విచ్చేయుచున్నారు 1925 వ సంవత్సరంలో వేమూరు శేషయ్య కుమారుడు వెంకటసుబ్బయ్య పేరుతో వారి స్వగృహంలో ప్రారంభించబడి హిందూ (ఎయిడెడ్) స్కూల్ గా బ్రిటిష్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడి వెంకట సుబ్రహ్మణ్యం కరస్పాండెంట్ గా శేషగిరిరావు ప్రధానోపాధ్యాయులుగా అల్లూరు గ్రామస్తుల ఆదరణ పొంది ఆ విధంగా ప్రారంభమైన పాఠశాల 1979 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విలీనమై పంచాయతీ సమితి పాఠశాలగా 1983లో యూపీ మండల ప్రజా పరిషత్ స్కూల్ గా 2020లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూపొంది ఇంత గొప్ప చరిత్ర నేపథ్యంలో సుబ్బయ్య బడి ఈనెల 19వ తేదీ నూరేళ్ల పండుగను పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించేందుకు సంకల్పించారు ఈ కార్యక్రమానికి పూర్వపు ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరై సుబ్బయ్య బడి నూరేళ్ల పండుగలో పాల్గొని మా ఆతిథ్యం స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులు పి చెంచయ్య తెలియజేశారు హాజరవుతున్న పూరవు ఉపాధ్యాయులు విద్యార్థులు తమపేర్లను 994 9203922 నెంబర్‌కు మెసేజ్‌ద్వారాగాని వాట్సాప్ ద్వారాగాని ఫోన్‌చేసి గాని తమ రాకను తెలియజేస్తుందిగా తెలిపారు

## నెల్లూరు నగర కమిషనర్‌ను వదిలే ప్రసక్తే లేదు: కాకాణి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** ఇటీవల వైఎస్ఆర్‌సిపి నాయకులు బాలకృష్ణారెడ్డి ఇల్లు కూల్చివేతపై వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నగర ఇంచార్జి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఆదివారం నగరంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ తేది కమిషనర్ స్వయంగా కోర్టుకు హాజరుకావాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా బాలకృష్ణారెడ్డి భవనాన్ని కూలదోసారు. రాజకీయ కక్షపూరిత వివరించారని తెలిపారు. నెల్లూరు నగరంలో ఇంకో కమిషనర్ అయితే రాజీనామా చేసి వెళ్లిపోయేవారు అన్నారు. నేడు కోర్టులో కమిషనర్ నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మంత్రి నారాయణ నెల్లూరు నగరంలో విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్న నేతలు, అనుచరుల పై దాడులు చేస్తున్నారు. మంత్రి నారాయణ ఎన్ని రోజులు రాజకీయాల్లో ఉంటారో తెలియదు కానీ ఆయన విధానాలు సరికాదన్నారు. వైసిపి నేత బాలకృష్ణారెడ్డి భవనాన్ని కూల్చివేయడం దుర్మార్గం. భవనాన్ని కూల్చివేయడం వెనకాల నెల్లూరు నగర కమిషనర్ అన్యాయంగా వ్యవహరించారన్నారు. గత 50 సంవత్సరాలుగా అక్కడ బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. మంత్రి నారాయణ గతంలో కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు బాలకృష్ణారెడ్డి నివాసం అక్కడున్న సంగతి నారాయణకు తెలియదా అని ప్రశ్నించారు. ఖాళీ స్థలాల్లో యాజమానులు పన్నులు కట్టకుండా ఉంటే నెల్లూరు నగర కమిషనర్ అక్కడ ఆ భూమిని స్వాధీనం చేసుకుందామని బోర్డులను పెట్టడం దుర్మార్గం. మంత్రి నారాయణ, పిచ్చి నారాయణలాగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు.. తప్పు చేసిన అధికారులను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వైసిపి నాయకుడు భవనాన్ని కూల్చివేయడం వల్ల మంత్రి నారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ అప్రతిష్ట మూట కట్టుకుంది. పిచ్చోడి చేతిలో రాయిలాగా నెల్లూరులో పరిపాలన సాగుతోందని తెలిపారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ప్రసన్న



కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో గాయపడి నెల్లూ రులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ నాయకులు బెల్లంకొండ శ్రీధర్ సతీమణి, దండి గుంట సర్పంచ్ బెల్లంకొండ సుప్రజను ఆదివారం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని డాక్టర్‌లను మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు పి. అచ్యుత్‌రెడ్డి, దంపూరు సర్పంచ్ సురేంద్రరెడ్డి, విడవలూరు వైస్ ఎంపీపీ సీనయ్య, తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ప్రత్యేక ప్రతిభా పాఠవాలు





**వింజమూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** ఏబీఆర్ఎస్ఎం అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) ఆధ్వర్యంలో ఆదివారం వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పదో తరగతి సిల్వర్ జూబ్లి మెగా టాలెంట్ టెస్టుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఆర్‌డీఓ మాజీ ఛైర్మన్ కేంద్ర రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు అయిన డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్నటువంటి విద్యార్థులలో ఉన్నటువంటి ప్రత్యేక ప్రతిభా పాటవాలు గుర్తించి వారికి తగిన శిక్షణను ఇచ్చి వారిని ఉన్నత లక్ష్యాల వైపు మళ్లించే బాధ్యత ఉపాధ్యాయులుదేనని ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కృషి చేయాలని కోరారు. అదే విధంగా నేడు భారతదశం లోని ప్రతిష్ఠాత్మకమైన అంతరిక్ష పరిశోధనా సంస్థ అయినటువంటి ఇస్రోకు నేతృత్వం వహించిన టువంటి వారు, శాస్త్రవేత్తలుగా పని చేస్తున్నటువంటి ఎంతో మంది గ్రామీణ ప్రాంతాల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని వచ్చిన వారేనని నాతో సహ డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ కస్తూరి రంగన్, డాక్టర్ నారాయణ, మొదలైన వారందరూ కూడా ఈ కోవకే చెందుతారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో భారతదేశంలో విద్య, వైద్యం, గృహ, వ్యవసాయ, రక్షణ, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో ప్రగతిని , సాధించిందని ముఖ్యంగా రక్షణ రంగంలో అవసరమైన పరికరాలను విదేశాల నుండి దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు ప్రపంచంలోని అనేక దేశాలకు ఎగుమతి చేసుకునే స్థాయికి చేరిందని పేర్కొన్నారు. కరోనా విపత్తులలో భారతదేశంలో తయారు చేసిన వ్యాక్సిన్ ప్రపంచంలోని దాదాపు 153 దేశాలకు ఎగుమతి చేశారని, తద్వారా భారతదేశం డమ లోని డాక్టర్ల, శాస్త్రవేత్తల యొక్క ప్రతిభాపాటవాలు ప్రపంచానికి తెలిశాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించిందని నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ రంగాలలో ప్రపంచంలోనే అత్యున్నతమైన ఆయుధాలను, టెక్నాలజీని భారత సైన్యం వినియోగిస్తుందని భారతదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం ఏ దేశం ఊడా చేయలేదని ఇది భారతీయులైనటువంటి మనందరం గర్వపడేటువంటి విషయమని పేర్కొన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీఓ) కి చెందినటువంటి దాదాపు 43 ప్రయోగశాలలు దేశవ్యాప్తంగా ఉన్నాయని వీటి ద్వారా రక్షణ రంగానికి, సైన్యానికి అవసరమైనటువంటి మౌలిక వసతులు, సాంకేతికత మొదలైన వాటి గురించి అత్యున్నతమైనటువంటి పరిశోధనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి వెనుకబడిన ప్రాంతమైనటువంటి ఉదయగిరి నియోజకవర్గంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఎంతైనా అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో చదువుతున్నటువంటి పదో తరగతి విద్యార్థుల్లో ఎక్కువ మంది ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రత్యేక శిక్షణ అందించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంబం విజయం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఆపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పదో తరగతి మెగా టాలెంట్ టెస్టుకు దాదాపు 500 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో మొదటి పది స్థానాలలో నిలిచినటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంబం విజయ రామిరెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, డాక్టర్ మాసిలామని, ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీఎస్ బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి వెంగయ్య, జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, వింజమూరు మండల ఆపస్ నాయకులు గోపిరెడ్డి మాధవ, మండాడి శ్రీనివాసులురెడ్డి, చలమయ్య, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, పులిమి వెంకగళరావు, నియోజకవర్గం నుంచి వచ్చినటువంటి ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు




**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు ఆదివారం జరిగాయి. ఇందుకూరుపేట మండలం పల్లపాడు గ్రామంలో ముందుగా గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలకు మహాత్మాగాంధీ యొక్క జీవిత విశేషాలు గురించి తెలియజేశారు. అనంతరం తినుబండారాలను పంచిపెట్టారు. ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కందుకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని అలా వారి కళ్యాణ మండపంలో అల్లు శ్రీనివాసరావు కుమార్తె శ్రీలేఖ, శ్రీహరి వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా కందుకూరు పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం నందు దివి కృష్ణయ్య కుమారుడు అచ్యుత్ కుమార్, పవిత్ర వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూ వరులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం



**నెల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త-వైద్యం** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకుని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కోస్తాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జ్ సంవిధాన్ గౌరవ అభియాన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ సూచించారు. ఆదివారం నగరంలోని రామలింగాపురం మండలం మాగుంట లేఅవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ సభ నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాధాకృష్ణ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచమంతా స్మరించదగ్గ వ్యక్తి అని అన్నారు. అలాగే ఆయన రాజ్యాంగ రూపకర్తగా భారతదేశ అభివృద్ధికి బాటలు వేశారని మన భారత ప్రధాని నరేంద్రమోదీ అంబేద్కర్ వారసుడిలా పని చేస్తూ ఆయన ఆశయ సాధన కోసం అంబేద్కర్ వారసుడిలా పని చేస్తూ ఆయన ఆశయ సాధన కోసం అంబేద్కర్ స్మృతి చిహ్నాలను పంచతంత్ర పేరుతో ఆయన సొంత ఊరు మాహులోను నాగటూరు, బొంబాయి, ఢిల్లీ, లండన్‌లలో ఆయన విగ్రహాలను మ్యూజియంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 1990లో ఆయనకు భారతరత్నను ప్రకటించి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటాన్ని పెట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. అంబేద్కర్‌పైన వ్యంగ్యంగా కార్టూన్ వేసి ఆ కార్టూన్‌ను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చిన విషయాన్ని సైతం గుర్తించి దానిని తొలగించారని నేటి రిజర్వు బ్యాంకు ఏర్పాటుకు ఆనాటి అంబేద్కర్ కృషి అమోఘం అన్నారు. అలాగే బీసీల కోసం జాతీయ స్థాయిలో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చట్టబద్దత కల్పించడం సంతోషదాయకం అన్నారు. అట్లే అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 125 నాణెము పది రూపాయల నాణెం అంబేద్కర్ చిత్రంతో ముద్రించడం జరిగిందన్నారు. అలాగే భీమ్ యాప్ ద్వారా డిజిటల్ ట్రాన్సాక్షన్స్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పై విధంగా ఎన్డీఏ ప్రభుత్వం అంబేద్కర్‌ను దేశంలోనే కాకుండా ప్రపంచ మొత్తం గుర్తించుకునే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తుందని అన్నారు. ప్రయోగరాజ్ కుంభమేళా నుంచి తీసుకువచ్చినతీర్థ ప్రసాదాలను అందరికి పంచిపెట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గత 55 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని 98 సార్లు సవరణలు చేసి తూట్లు పొడిచిందన్నారు. ప్రతి సవరణలోనూ భారతదేశానికి భారత జాతికి నష్టం కలిగించారన్నారు. అలాగే నెహ్రూ మంత్రి వర్గంలో మంత్రిగా ఉన్నటువంటి అంబేద్కర్‌ను అనేక సార్లు మంత్రి వర్గ సమావేశాలకు పిలవకుండా అవమానించారని దీంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారని 1951, 52వ సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో అంబేద్కర్ పైన అంబేద్కర్‌కు పీఏగా పని చేసిన వ్యక్తినే పోటీగా పెట్టి ఆనాటి ప్రధానమంత్రి నెహ్రూ ప్రచారం నిర్వహించి అంబేద్కర్‌ను ఓడించి పీఏని గెలిపించారని ఆ విధంగా అంబేద్కర్‌ను అవమానాలు పాలు చేశారని అన్నారు. అలాగే ఆయన చనిపోయిన తర్వాత కూడి ఢిల్లీలో స్మారక చిహ్నం ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రామలింగాపురం మండల అధ్యక్షులు అడపాల మదన్ సాయిరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు విజయశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బి.ముని సురేష్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు అవినాష్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు నారాయణ, బూత్ అధ్యక్షుడు కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఎం డబ్ల్యూఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గిరినాయుడు



**నెల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త-వైద్యం** కమ్యూనిటీ పారా మెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు (ఆర్ఎంపీ, గ్రామీణ వైద్యుల) 2025 డైరీని ఆదివారం నగరంలోని దుర్గా మీటర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కిమ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరి నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఆర్ఎంపీలదే ప్రథమ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలకు వెద్య సేవలు అందించడంలో వాళ్ల సేవలు ఎనలేనివన్నారు. గ్రామ స్థాయిలో వాళ్ల వైద్య సేవలను అందిస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారని తెలియజేశారు. పేదల ప్రాణాలను కాపాడడంలో కార్పొరేట్ డాక్టర్లు కంటే ముందు ఆర్ఎంపీలే కాపాడుతున్నా దీని అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదని గిరి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ పారా మెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు గిరి నాయుడికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం కమ్యూనిటి పారా మెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు అధ్యక్షులు డాక్టర్ ఖాజామియ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిరాజ్, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరి కేశవ చౌదరి, ప్రధాన కార్యదర్శి భాను కిరణ్, ఉపాధ్యక్షులు దశకంటది శర్మ(చిన్న), సయ్యద్ ఖాజామొహిద్దిన్, చాంద్ భాషా, సమాచార ప్రచార కార్యదర్శి ఏ.ప్రసాద్, మహిళా అధ్యక్షులు ఎంవీ సుకన్య, చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ చైర్మన్ ఎస్‌వీ రమేష్, జాయింట్ సెక్రటరీలు జాలాది కృష్ణవేణి, జావీద్, వెంకన్నబాబు, జే.రమణ, బాల మురళి, గోవింద్, ఖాజా రసూల్, ప్రశాంతి, జమీర్, నాగమణి, ప్రసాద్, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం




ఉలవపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త చదవడం మాకిష్టం అనే కార్యక్రమం గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంధాలయంలో ఆదివారం నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో నీతి కథలు, స్వతంత్ర సమరయోదుల జీవిత చరిత్రలు చదివించి ఆ తర్వాత పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధపాలకుడు మాట్లాడుతూ ప్రతి ఆదివారం స్థానిక గ్రంధాలయంలో చదవడం మాకిష్టమని కార్యక్రమం చేయటం వల్ల విద్యార్థులు గ్రంధాలయాలకు వచ్చేందుకు అలవాటు పడతారని దీని వలన విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటున్నారని అన్నారు.

## గ్రామాల్లో పెరిగిపోతున్న కుక్కలు, కోతుల బెడద

### - పట్టించుకోని పంచాయతీ అధికారులు



**ఉలవపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** వినాయకుడు ఆలయం నుంచి బీసీ కాలనీ ప్రాంతంలో మరీ ముఖ్యంగా రోడ్లపైనే కుక్కల ఆవాసాలుగా మారాయి. సంబంధిత పంచాయతీ కి ఎన్ని సార్లు మొరాయించుకున్న తమ గోడు పట్టించుకునే నాధుడే లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న ఉలవపాడు ట్రంకు రోడ్డులోను, భీమవరం గ్రామంలో కుక్కలు దాడి చెందిన విషయం విధితమే. కాబట్టి సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో క్కలు కోతల బెడద రోజు రోజుకు పెరిగి పోతుంది. పట్టణంలో అయితే కుక్కల గుంపు 30కు తక్కువ కనపడడం లేదు. గ్రామాల్లో కోతుల బెడద మామూలుగా మనుషులపై దాడి చేతికొచ్చిన పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. ఈ క్రమంలో స్కూల్ ఎలిమెంటరి స్కూల్‌లలో తమ పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు వెంట ఉండాల్సిందే. మహిళలు ఇళ్లల్లో పని చేసుకునే క్రమంలో కోతులు ఇళ్లల్లోకి చొరబడి మహిళలను వృద్దులను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. మరి ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రతి వీధిలోనూ 10 నుండి 20 కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి సమయంలో వివిధ ప్రాంతాల నుంచి విధులు ముగించుకుని లేక ప్రయాణం చేసి తమ స్వగృహాలకు వెళ్లే క్రమంలో మందలు మందలుగా ఉన్న కుక్కలను చూసి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## వైసిపి విప్‌గా ఊటుకూరు నాగార్జున



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికలకు వైసిపి యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. వైసిపికి వీర విధేయుడుగా 13 డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున తన దైన శైలిలో పతిత్తులపై వీరుచుకుపడుతుంటారు. అయితే జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి సిటి ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యూహంతో వైసిపి రెబల్ కార్పొరేటర్స్‌కి చెక్ పెట్టేందుకు ఊటుకూరు నాగార్జునను ఆయుధంగా మార్చారు. వారి స్వలాభం కోసం పార్టీ గుర్తుతో గెలిచి పార్టీ ఫిరాయించిన వారిపై గురించి కొట్టేందుకు వైసిపి జిల్లా పెద్దలు టార్గెట్ పిక్ చేశారు. పార్టీ ఫిరాయించి వైసిపి డిప్యూటీ మేయర్ అభ్యర్థికి ఓటు వేయని వారిపై వేటు వేసేందుకు సిద్ధం చేశారు. నగర కార్పొరేషన్ నూటికి నూరు శాతం వైసిపి కార్పొరేటర్లు గెలిచిన వారు పార్టీ విరాయించి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. వైసిపికి ఇప్పుడు బలం లేదని తెలిసిన వ్యక్తులపై ఎత్తులు వేసి ఊటుకూరు నాగార్జునని రంగంలోకి దించారు. ఈ నేపథ్యంలో జరగబోయే కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఏం జరుగుతుందో అని నెల్లూరు నగర రూరల్ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైన నాగార్జున పాఠశాల విద్యార్థిని



పొదలకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త పట్టణంలోని నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని కాకులూరు రూపాళి రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైందని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. సునీతా రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్. లక్ష్మి దుర్గ తెలిపారు. నెల్లూరు నగరంలో విశ్వం ఎడ్యూటెక్ ఆధ్వర్యంలో నేతాజీ ఎంఎస్ఆర్ పైలట్ స్కూల్‌లో అబాకస్ జోనల్ స్థాయి పోటీలు ఆదివారం జరిగాయి. జోనల్ స్థాయి పోటీలలో సుమారు 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కె. రూపాళి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయిలో విజేతగా నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. త్వరలో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ఈ విద్యార్థిని పాల్గొననుంది. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి అభాకస్ పరీక్షకి ఎంపిక కావడం పట్ల పాఠశాల చీఫ్ అడ్వైజర్ సుబ్బారావు, డైరెక్టర్ ఏ. చంద్రశేఖర్, జీఎన్. రెడ్డి, డీన్ సిహెచ్ కృష్ణ, ఏఓ జీవీఆర్ రూపాళిని అలాగే ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. గైడ్ చేసిన ఉపాధ్యాయునిలు పవిత్ర, ఎస్. వైష్ణవిలను అభినందించారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టెలిఫోన్, విద్యుత్ కూటమితో సరఫరా



విడవలూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త అలగానిపాడు పంచాయితీలో టెలిఫోన్, విద్యుత్ స్తంభాల నడుమ విద్యుత్ సరఫరా సంబంధిత అధికారులు అందిస్తున్నారు. హరిజనవాడ కాలనీలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉంటే దానికి తోడు టెలిఫోన్ సరఫరా స్తంభానికి విద్యుత్ తీగలు అమర్చడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలం వస్తే విద్యుత్ స్తంభం తాకాలంటే తగిన జాగ్రత్తలు తీసుకుంటాం మరి ఇనుముతో టెలిఫోన్ స్తంభం ఏర్పాటు చేసి ఉంటే ఆ స్తంభానికి విద్యుత్ తీగలు అమర్చడం ప్రజల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చలగాట మాడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### - మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సి. కృష్ణారెడ్డి




**నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సమాజంలోని మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సి. కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం నెల్లూరు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు స్థానిక వెంకటేశ్వర పురం గాంధీ గిరిజన ఎస్టీ కాలనీలో నిర్వహించిన అవగాహన సదస్సులో సిఐ పాల్గొని ప్రసంగించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళలు, బాలబాలికల సంరక్షణ చర్యలు, ఫోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ క్రైంలపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ శ్రీహరి, సతీష్, సిబ్బంది కె. ప్రసాద్, టీవీఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో రోడ్డుకు మహర్ధశ



విడవలూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం నుండి ఊటుకూరు వరకు 30 లక్షలతో రోడ్డు మరమ్మతులకు కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీకారం చుట్టారు. కొన్నాళ్ల నుండి రోడ్డుకు గుంతలో పడి ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ప్రజల కోసం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. అందులో భాగంగానే రోడ్డు మరమ్మత్తుల పనుల కోసం నిదులు తీసుకురావడం 30 లక్షల వ్యయంతో కొడవలూరు రైల్వే గేట్ వద్ద ఎమ్మెల్యే ప్రారంభించారు. ఊటుకూరు నుండి నాణ్యతతో మరమ్మతుల పనులు గ్రామాల నాయకుల సలహాలతో వేగవంతంగా పనులు చేయడం జరుగుతుంది.

## అంకమ్మ తల్లికి విశేష పూజలు



విడవలూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త మండల కేంద్రంలో గ్రామ దేవతగా వెలసియున్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, వివిధ రకాల అలంకరణ చేశారు. సాయంకాలం అభిషేకం, కుంకుమార్చన పూల అలంకరణ రాత్రి పల్లకి సేవ, భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు. ఆలయ అర్చకులు కొర్నాగిరి, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త** కావలిపట్టణానికి చెందిన నువ్వుశెట్టి ఈశ్వర్, లక్ష్మిప్రియ దంపతుల కుమార్తె చైతన్య వివాహవేడుకల్లో ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణ కలయిక కళ్యాణమండపంలో ఈ వివాహం జరిగింది. ఎమ్మెల్యేవెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, పాల్గొన్నారు.

# 30వ డివిజన్‌లో దోమలపై దండయాత్ర కార్యక్రమం



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపు మేరకు 30వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆషిక్ అలీఖాన్ ఆధ్వర్యంలో 30వ డివిజన్ నక్కగోపాల్ నగర్‌లో ఉదయం దోమలపై దండయాత్ర కార్యక్రమం నిర్వహించారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్, సైడ్ డ్రైన్లలో స్ప్రేయర్ మిషన్స్ ద్వారా కిరోసిన్ స్ప్రే, బ్లీచింగ్ పౌండ్ చల్లరు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జి ఆషిక్ అలీఖాన్ మాట్లాడుతూ డివిజన్ నందు ఉన్న అన్ని ఏరియాలో దోమల బెడదా లేకుండా చర్యలు చేపటట్టాలని శానిటేషన్ సిబ్బందిని కోరారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని రూరల్ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టం వచ్చినా నిలబడే ఏకైక నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా 30వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ 8 ఇంచార్జి మన్నేపల్లి రఘు, మాజీ ఏఎంసి చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, రాజక కార్పొరేషన్ ఎక్స్ చైర్మన్ యనదయ్య, పోలీస్ కాలనీ ఇంచార్జ్ దోమరాజు ఓబుల్ రాజు, శ్రామిక నగర్ ఇంచార్జి జమీర్ భాయ్, డాక్టర్ చంద్ర, చాణక్యపురి ఇన్చార్జి మహేష్ నాయుడు, జనసేన పార్టీ కృష్ణ, 30వ డివిజన్ జనసేన వార్డ్ ఇన్చార్జి షేక్ కరీం, ఇందిరా, హసీనా, హరీష్, భారతీయ జనతా పార్టీ నాయకులు తోట సుబ్బారావు, సచివాలయం సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమలకు కేరాఫ్ అడ్రస్‌గా నెల్లూరు రూరల్

### - కాళీ ప్లాట్ ఓనర్స్ నిర్లక్ష్యం
### - విష జ్వరాలతో అల్లాడుతున్న జనం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** ఒక్కొక్క ఊరికి ఒక్కొక్క ఫేమస్ అని అంటుంటారు. అయితే నెల్లూరు రూరల్ మాత్రం దోమలకు ఫేమస్‌గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఓ వైపు దోమలపై దండయాత్ర అంటూ నియోజకవర్గం మొత్తం కార్యకర్తలు, నాయకులతో కలిసి దోమల నివారణకు చర్యలు తీసుకుంటుంటే మరోవైపు కోట్లకు పడగలెత్తిన బిల్డర్స్ రియల్ స్టేటస్ బిజినెస్‌ల కోసం ఖాళీ ప్లాట్స్‌కొని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఆ ప్లాట్స్‌లో విపరీతమైన మురికి నీరు. చెత్త, పిచ్చి మొక్కలు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతూ దోమలకు కేంద్ర బిందువుగా మారి స్థానిక ప్రజల పట్ల శాపంగా మారింది. నెల్లూరు రూరల్ పరిధిలోని అన్ని లేఔట్‌లో అన్ని కాలనీలో వీధికి రెండు మూడు కాళీ ప్లాట్స్ ఉండడంతో ఈ పరిస్థితి విపరీతంగా మారింది. ఇప్పటికే ఇంటికి ఒకరు చొప్పున జ్వరాలతో అల్లాడుతున్నారు. నెల్లూరు రూరల్‌లో మధ్య తరగతి, పేద వారు నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటే మరో వైపు వారి ఆస్తులు పెంచుకునేందుకు ప్లాట్లు కొని ఖాళీగా వదిలేసిన కోటీశ్వరులను కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లే నెల్లూరు రూరల్‌లో విపరీతంగా దోమలు పెరిగిపోవడానికి కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు కూటమి నాయకులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో రంగంలోకి దిగి దోమలు నివారించేందుకు చర్యలు తీసుకుంటుంటే మరోవైపు కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంతో దోమలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా దోమలు నివారణ కోసం కాళీ ప్లాట్స్ ఉన్న ఓనర్స్‌ని ప్లాట్స్ క్లీన్ చేసి ఉంచుకోవాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని తెలిపితేనే ఈ దోమల నివారణకు పరిష్కారం దొరుకుతుందని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే చాలిచాలని జీతాలతో కూలీ పనులకు వెళ్లి సంపాదించుకున్న డబ్బులు మస్కిటో కాయిన్స్, ఆల్ ఔట్స్, దోమల కడ్డీలకు వచ్చే డబ్బులు సరిపోతున్నాయని ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి కాళీ ప్లాట్స్ యాజమానులను పిలిపించి ప్లాట్స్ క్లీన్ చేసుకోవాలని చెప్పాలని రూరల్ ప్రజలు కోరుతున్నారు.

## నేతన్న అండగా నిలుస్తాం : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంలో నూత్మాపూర్ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో ఆత్మీయత, ఆప్యాయతతో సాదరంగా గ్రామ ప్రజలు ఆహ్వానించారు. 22 వ రోజు ప్రారంభమైన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం సౌత్ మోపూరు గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ప్రతి గడపకు వెళ్లిన ఆయన స్థానిక చేనేత కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు మన ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని వారికి భరోసాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామన్నారు. ఏ కష్టం వచ్చినా నిత్యం రూరల్ కార్యాలయం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు నేను అందుబాటులోనే ఉంటానని ఒక్క మాటతో పలికే మేమున్నంత వరకు నెల్లూరు రూరల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సమస్యలు పరిష్కరించేలా ముందుకు సాగుతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

## గాయపడిన సర్పంచ్‌ని పరామర్శ : మాజీ మంత్రి ప్రసన్న



**విడవలూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** మండలం దండిగుంట గ్రామ సర్పంచ్ బెల్లంకొండ సుప్రజ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు. ఈఎన్‌ఈఎల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వైకాపా నాయకులు బెల్లంకొండ శ్రీధర్ సతీమణి సుప్రజను మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి పరామర్శించి వారికి అందుతున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. డిసిఎంఎస్ మాజీ చైర్మన్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు పూండ్ల అచ్యుత్‌రెడ్డి, దంపూరు సర్పంచ్ ఇనగంటి సురేంద్ర రెడ్డి, విడవలూరు వైస్ ఎంపిపి ఆవుల శ్రీనివాసులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన మానస విద్యార్థులు



**చేజర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** మండల కేంద్రమైన చేజర్ల లోని మానస ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థా యిలో అబాకస్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి తెలి పారు నెల్లూరు నగరంలో ప్రతిభా విద్యాల యంలో అబాకస్ జిల్లా స్థాయి పోటీలు ఆది వారం నిర్వహించారు ఈ పోటీలలో 6 మం ది విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపికయ్యారు స్టార్ జూనియర్ లెవెల్ నందు వెంకట గగన్ ప్రథమ స్థానం ఎంపికయ్యారు జూనియర్ లెవెల్ నందు కే హాసిని ప్రథమ స్థానం సాధించింది సీనియర్ లెవెల్ ద్వితీయ స్థాయి మోక్షిత్ వేదిక మాథ్స్ నందు స్వప్న అను మహిత కైవసం చేసుకున్నారు రాష్ట్రస్థాయి 6 మంది విద్యార్థులు ఎంపీ కావడం పట్ల పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

## అబాకస్ పోటీలలో రాష్ట్రస్థాయి ఎంపికైన లుంబిని విద్యార్థులు



**చేజర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** మండల కేంద్రమైన చేజర్ల లోని బోడిపాడు సమీపంలో ఉన్న లుంబిని ఇంగ్లీష్ మీడ ియం విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయి అబాకస్ పో టీలలో ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి రమే ష్ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలో ప్రతిభ విద్యాలయంలో అబాకస్ జిల్లా స్థాయి పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో ఇరవై పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో. లుంబిని పాఠశాల విద్యార్థులు ముగ్గురు రాష్ట్రస్థాయి ఎంపికయ్యారు సీనియర్ విభాగంలో బి ప్రసూద్ సాయి ప్రథమ స్థానం సాధించారు జూనియర్ విభాగంలో బి శరన్ తేజ జి సురేంద్ర లు ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు రాష్ట్రస్థాయి విద్యార్థులు ఎంపి కావడం పట్ల పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

## సైన్సుక్విజ్ పోటీలు నిర్వహించిన కావలి ఐఎంఏ




**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలి ఇండియన్ మెడికల్ అసోసియే షన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సైన్సు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని కావలి ఐఎంఏ అధ్యక్షుడు, ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెంట్ డాక్టర్ కామంచి సుబ్బా రావు తెలిపారు. ఆదివారం కావలి పాతవూరులోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి వైజ్ఞానిక ప్రాంగణంలో సైన్సు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడారు. కావలి ఐఎంఏశాఖ ఇప్పటికి 19వ సారి సైన్సు క్విజ్ పోటీలు నిర్వహించిందన్నారు. విద్యార్థుల్లో సైన్సు పట్ల అభిరుచి పెంచాలన్న సంకల్పంతో ఐఎంఏశాఖ సైన్సు క్విజ్ పోటీలను నిర్వ హిస్తుందన్నారు. 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్సు క్విజ్ జీవప్రదాత ఐఎంఏ గౌరవ సలహాదారు డాక్టర్ బెజవాడ రవికుమార్ మా ట్లాడుతూ సైన్సు క్విజ్ పోటీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ గోపీకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ శివప్రసాద్, సైన్సు క్విజ్ ఆర్గనైజర్స్‌గా డాక్టర్ శ్రీరామ్‌మనోహర్‌బాబు, డాక్టర్ కొల్లి గంగాధర్‌రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెట్టు మండలపరిషత్ అప్పర్‌ప్రైమరి పాఠశాల టీచర్ సోమశిల స్వర్ణలతను ఘనంగా సత్కరించారు. మ్యాథ్స్ టీచర్ తన ప్రాసకవితలతో విద్యార్థులను ఆకట్టుకు న్నారు. చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ టి. లుకోధర్, కరస్పాండెంట్స్ వెంకయ్య, మధుసూధన్‌రావు, జనవిజ్ఞా నవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, జానకిరామ్, హరినాథ్, ఐఎంఏ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్టుబడి సామాగ్రి అందజేసిన మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి



**దగదర్తి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** దగదర్తి మండలంలోని దుండిగం గ్రా మంలో గల అరుంధతివాడలో మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు ఆదివారం తెలు గుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇం టింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్కడి వారికి గృహ నిర్మాణానికి అవసరమైన రేకులు, సిమెంట్, పైపులు రవీంద్రనాయుడు తన సొంత నిధులతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వీరితో పాటు ఈ కార్యక్రమంలో దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జీ కంచర్ల కృష్ణ, పార్టీ నాయకులు రేవంత్, శివ, రమణమ్మ, పెంచలమ్మ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకం



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని, దీనిని సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారిణి పి. శోభారాణి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో కోవూరు , కావలి, నెల్లూరు ఏఎస్‌డబ్ల్యూవో పరిధిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పునశ్చరణ అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సమయం కొంతే ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గీతాంజలి కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా చొరవ తీసుకుని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ చేయడం అభినందనీయమని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు మొత్తం నూరుశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎల్‌వీఎల్ఎన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల ఇటువంటి విద్యార్థులకు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఒక వేదిక కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. తమ కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు కేవలం చదువే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు , క్రీడల పట్ల ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు. వసతి గృహంలో చదువుతున్న ప్రతి విద్యార్థి తాను అత్యధిక మార్కులతో సాధించాలనే పట్టుదల కలిగి ఇటు పాఠశాలకు, అటు వసతి గృహానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పి. తిరుపతయ్య, నెల్లూరు ఏఎస్‌డబ్ల్యూ కె. హజరత్తయ్య, రాష్ట్ర సంక్షేమ వసతి గృహ అధికారుల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్‌లు కె. కృష్ణయ్య, నారాయణ, అహ్మద్‌బాషా, పవన్, కోవూరు , కావలి, నెల్లూరు సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సంబంధించిన సంక్షేమాధికారులు ఉన్నారు.

## జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గానికి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం నూతన అధ్యక్షుడిగా కోవూరు సబ్ ట్రెజరీ అధికారి పి. కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ప్యానెల్‌లో సహోద్యక్షులుగా సయ్యద్ వహిద్దీన్ రహమాన్ , ఉపాధ్యక్షులుగా కె. మమత, షేక్ ఖాదర్‌వలి, ఆర్. కొండలరావు, ఐ. మునిసుమన్, కార్యదర్శిగా కె. నరేంద్రబాబు, సంయుక్త కార్యదర్శులుగా టి. విజయకుమారి, వి. ముకుందవల్లి, ఆర్. భాస్కర్‌రావు, కోశాధికారిగా టి. సౌభాగ్యవతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కె. దొరబాబు, ఈ. శ్యామ్ ప్రసాద్, పి. జవహర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఎం. పెంచలరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా విజయవాడ నుంచి వచ్చిన బి. సతీష్, గుంటూరు నుంచి వచ్చిన ఎస్. ఆంజనేయులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ట్రెజరీ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం ఎంపికైన నూతన పాలకవర్గాన్ని శాలువా, పుష్పమాలతో సత్కరించారు.

## పరీక్షలంటే భయాన్ని విడనాడాలి



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని ఈ పరీక్షల్లో ప్రతి విద్యార్థి భయాన్ని విడనాడి ముందుకు సాగితే మంచి ఫలితాలు మీ వెంటనే వస్తాయని, జిల్లా లోని పలువురు వ్యక్తిత్వ వికాస నిపుణులు విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజ నీరింగ్ కళాశాలలో ఆదివారం కోవూరు , నెల్లూరు , కావలి ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం ఓరియెంటేషన్ పునశ్చరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరీక్షలంటే ఉన్న భయాన్ని ముందుగా విడనాడాలన్నారు. పరీక్షల్లో ప్రశ్నాపత్రం ఇవ్వగానే వెంటనే పరీక్షలు రాయకుండా ఒకటికి రెండు సార్లు ఆ పరీక్షా పత్రాన్ని పూర్తిగా చదివి ఆకళింపు చేసుకోవాలన్నారు. అందులో ముందుకు మనకి ఏ ప్రశ్నకైతే పూర్తి సమాచారం ఉందో అటువంటి దానికి జవాబు రాసి పరీక్షలు ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా బెరుకుతనం, సాధించగలమా అనే నిరసక్తత విడనాడాలన్నారు. సులువుగా పరీక్షల్లో ఉత్తీర్ణులు అవుతారనే నమ్మకాన్ని ప్రతి విద్యార్థి కలిగించుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇంగ్లీష్, సైన్స్, లెక్కలు, తెలుగుపరీక్షలకు సంబంధించి పలు నూతన టిప్స్‌ను వ్యక్తిత్వ వికాస నిపుణులు విద్యార్థులకు అందించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పునశ్చరణ తరగతులు కొనసాగాయి. పాల్గొన్న విద్యార్థులకు గీతాంజలి కళాశాల యాజమాన్యం ప్రత్యేక ఆతిథ్యం కూడా అందజేయడం జరిగింది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### - నగర డిఎస్పి సింధు ప్రియ



**నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నగర డిఎస్పి సింధు ప్రియ రౌడీ షీటర్‌లను హెచ్చరించారు. ఆదివారం స్థానిక నవా బుపేట పోలీస్ స్టేషన్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్శనలో స్టేషన్ పరిధిలోని రౌడీ షిటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ సందర్భంగా, రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడి, ప్రతి ఒక్కరి పై నిఘా ఉంచుతున్నామని స్పష్టం చేశారు. వారు భవిష్యత్తులో సత్ప్ర వర్తనతో మెలగాలని, ఎలాంటి అనుచిత చర్యలకు పాల్పడకుండా సమాజంలో మంచి వ్యక్తులుగా మారాలని సూచించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో నగర బహిష్కరణ కానీ పిడి యాక్ట్ విధించే అవకాశం కానీ ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నవాబుపేట సిఐ షేక్ అన్వర్ భాష ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అబాకస్ తో విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు



**నెల్లూరు, ఫిబ్రవరి2 ప్రభాతవార్త-విద్య** అబాకస్ ను అభ్యసించటం ద్వారా వి ద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నా యని విద్యావేత్త నేజాతీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థా నిక విజయమహల్ గేట్ సమీపంలోని నేతాజీ పాఠశాలలో విశ్వంఎడ్యుటెక్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన జోనల్‌స్థాయి అబాకస్ పోటీల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చాలా మంది విద్యార్థుల్లో లెక్కలు అంటే భయం ఉంటుందని ఈ అబాకస్ నేర్చు కోవటం ద్వారా ఆ భయం పోతుందన్నారు. అలగే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. విశ్వం ఎడ్యుటెక్ మేనేజర్ గంగాధర్ మాట్లాడుతుఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలు పాల్గొ న్నా యన్నారు. వారిలో ఉత్తమంగా నిలిచిన 25మంది విద్యార్థులకు బహుమతులను అందించటం జరిగింద న్నారు. వీరు 9న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పాల్గొననున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రశాం త్, హరి, వర్షిత, శివ, సురేందర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ వ్యతిరేకిస్తూ ధర్నాందోళణ

### -బడ్జెట్ ప్రతుల దగ్ధం



**నెల్లూరు, ఫిబ్రవరి2 ప్రభాతవార్త- విద్య** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఆదివారం సిఐటియూ, వ్యవసాయ కార్మికసంఘాల ఆద ర్వంలో నగరంలోని స్థానిక మి నిబైపాస్‌లో ధర్నాందోళనలను నిర్వ హించారు. అనంతరం బడ్జెట్ ప్రతు లను దద్గం చేశారు. ఈ సందర్భంగా జాతీయ సిఐటియూ అధ్య క్షులు హే మలత, ప్రధాన కార్యదర్శి వెంకట్ ,రైతు సంఘం నాయకులు వి. కృష్ణయ్యలు మాట్లాడుతు కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. కర్షక, కార్మికులకు ఇది ఏమాత్రం న్యాయం చేసే విధంగా లేదన్నారు. కార్పోరేట్ శక్తుకు మాత్రమే ఊడిగంచేసేలా ఉందని ఏద్దేవా చేశారు. ఈ బడ్జెట్‌ను అందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. దీనిపై కేంద్రం పునరాలోచించుకోవాలని డిమాండ్ చేశారు. తోలుత అనిల్‌గార్డెన్స్ నుండి ర్యాలీగా అన్నమయ్య సర్కిల్‌కు చేరుకుని రాస్తరోక్కో నిర్వహించారు. సిఐటియూ రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, వి. వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, రర్సింగరావు, ప్రబాకర్, పాల్గొన్నారు.

## పునీత కానుక మాతా ఉత్సవంలో పాల్గొన్న పఠాబి



**నెల్లూరు, ఫిబ్రవరి2 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక 51వ డివిజన్ కపాడిపాలెంలో పెద్దబావి వీధిలో కుండా మల్లిఖార్జు న్, బాలకృష్ణల ఆధ్వ ర్యంలో నిర్వహించిన పునీత కాను క మాతా మహోత్సవంలో ముఖ్య అతి ధిగా రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ డైరె క్టర్ వేమిరెడ్డి పఠాభిరామిరెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానంలో ఆయన పాలు పంచుకుని భక్తులకు అనదానం చేశా రు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ ఆర్డర్స్ జారీ చేయకుండా ఎలక్షన్స్ ఎలా జరుపుతారు..?

### - విరుద్ధంగా ట్రెజరీ కార్యవర్గ ఎన్నికలు ప్రక్రియ - ఏటిఎస్ఏ రాజేష్



**నెల్లూరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త-** కలెక్టరేట్ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ట్రెజరీలో కార్యవర్గ ఎన్నికలు ఎలా జరుపుతారు అం టూ ఏటిఎస్ఏ సభ్యులు వి. రాజేష్‌బాబు, పివి కిషోర్‌కుమార్ విలేకరుల సమావేశంలో తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షునిగా 7.12.2019 ఏటిఎస్ఏ రాష్ట్ర ఎన్నికల నిర్వహించిన విషయం విధితమే. రాష్ట్ర అధ్యక్షుడుగా జి. రవికుమార్ జనరల్ సెక్రటరీగా రమణారెడ్డి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన విషయం కూడా అందరికీ తెలిసిందే. డి. రమణారెడ్డి చంద్రశేఖర్‌గా ఎన్నికలు కాబడిన జి. రవికుమార్‌ని కాదని వేరే వర్గంలో చేరి నెల్లూరు జిల్లా ఖజానా కార్యాలయంలో ఎన్నికలు జరుపుకున్నారు. అది ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సర్వీస్, బైలా ప్రకారం జిల్లా జనరల్ బాడీ మీటింగ్ పెట్టాలి. పత్రిక ప్రకటన చేయాలి, అదేమీ చేయకుండా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొసెడింగ్స్ ఆర్డర్స్ జారీ చేయకుండా ఎలక్షన్ ఎలా జరుపుతారు. దీనిని జిల్లా ఖజానా కార్యాలయం ఉద్యోగులు తరపున ఖండిస్తున్నాము. ఎన్నికలు చెల్లదంటూ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కోర్టు అమరావతిలో కేసు వేసారు. విచారణలో ఉన్నది గత ఏడు సంవత్సరాలు నుండి ఎన్నికలు జరుపుకుంటే అమరావతి హైకోర్టులో ఇరు వర్గాలు కేసులు పెట్టినందున వలన ఎన్నికలు జరుపుకోవడం వీలుకాదని ఇదే పెద్దలు చెప్పుకుంటూ వచ్చారు. అవతల వ్యక్తి అయినా జి. రవికుమార్ ఎటువంటి సమాచారం తెలియజేయకుండా అతని వద్ద నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ తీసుకోకుండా వారు స్వలాభం కోసం అధికారిని కాపాడుకునే ఉద్దేశంతో చీకటి రాజకీయాలు చేస్తూ 24 గంటలు ముందు జిల్లా ఖజానా సిబ్బంది ఉదయం 2.2.2025 ఉద యం 10 గంటలకు ఎన్నికలు జరుపుతున్నామని కొంత మంది చెప్పి కొంత మందికి చెప్పకుండా ఎల క్షన్ నిర్వహించే ఎలక్షన్ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వీళ్ళ ప్రలోభాలకు సహ కరించే అధికారులు నిర్మించుకుని ఎన్నుకుని జరు పుకుంటున్నారు. కాబట్టి ఏపీ టీఎస్ఐ కాబట్టి ఏపి టీఎస్ఐ బైలాకు వ్యతిరేకంగా నిర్వహించినందుకు ఈ ఎన్నికలు మేము ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు వివి రాజేష్ బాబు, పివి కిషోర్ కుమార్ తెలియజేశారు.

## ప్రభుత్వ నియమనిబంధనలతో వ్యాపారాలు సాగిస్తాం..!

**రియల్‌ఎస్టేట్‌లో తప్పులు ఉంటే సరిదిద్దుకుంటాం..!!**
**రియల్టర్లజోలికి రావద్దు... కావలిలో రియల్టర్లు...**



కావలి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రభుత్వ నియమ, నిబంధనలతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం సాగి స్తా మని, ఇప్పటివరకు ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకుంటామని, రియల్టర్లజోలికి రావద్దంటూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని కావలి పట్టణంలోని రియల్టర్లు ప్రాధేయపడ్డారు. కావలి పట్టణంలోని కలయిక కళ్యాణమండపంలో ఆదివారం కావలికి చెందిన రియల్టర్లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపినేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి మాట్లాడారు. గతంలో అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశా లమేరకు తాను పలు కార్యక్రమాలు చేపట్టామన్నది నగ్నసత్యమన్నారు. భూమి యజమానికి డబ్బులు చెల్లించి 30 అడుగుల రోడ్లువేసి పద్దతిగా ప్లాట్లు వేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చేసిన పనులవల్ల అధికారం కోల్పోవడం జరిగిందన్నారు. అయితే, ఆయన నెలకోసారి కావలికివచ్చి 126 ఎకరాలు ఏమైందంటూ అధికారులను రెచ్చగొడుతున్నారన్నారు. ఇది ఎంతవరకు సమంజసమన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేసిన తప్పిదాలవల్ల తాము తెలుసోతెలియకో భాగస్వాములమైనందుకు ఈ రోజు ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాను ఆయనకు ఎంతో అభిమానంగా ఉంటూ సేవలు అందిస్తే తనను ఆనాడు పార్టీనుండి సస్పెండ్ చేయించి ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టాడన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలో నలుగురు వ్యక్తులు ఉన్నారన్న విషయం తెలుసుకోవాలన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనలతో మున్సిపల్ నిబంధనల మేరకు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు సిద్ధమన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ రియల్టర్ వైసిపినేత జనిగర్ల మహేంద్రయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి అనుగుణంగానే రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తామన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికూడా ఈ వ్యాపారం చేశారన్నారు. అయితే, ఆయన వక్రీకరించే విధంగా ప్రకటనలు ఇవ్వడం కొత్తసమస్యలు సృష్టిస్తున్నాయన్నారు. ప్రతాప్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రముఖ రియల్టర్ వైసిపినేత ఈతముక్కల బాలమురళీరెడ్డి మాట్లాడుతూ ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకుంటామన్నారు. ఎవ్వరినీ ఇబ్బందిపెట్టమని ఎమ్మెల్యే దగుమాటిని కోరారు. ఎమ్మెల్యే సూచనలతో ప్రజలను దృష్టిలో పెట్టుకుని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తామన్నారు. మిగిలిన రియల్టర్లు మాట్లాడుతూ తమ జోలికి రావద్దని తప్పులు ఉంటే సరిదిద్దుకుంటామని తెలిపారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలను సంధించారు. ప్రముఖ రియల్టర్లు వైసిపినేతలు వేముల చెన్నకేశవులునాయుడు, కాటా శ్రీనివాసులురెడ్డిలు, మిగిలిన రియల్టర్లు లాయర్ బాబు, సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.